WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
శుక్రవారం 18 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## దసరా చీర్స్ @120 కోట్లు..

ఆబార్కీ శాఖకు పండుగ జోష్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జోరుగా మద్యం విక్రయాలు



సుబేదారి, అక్టోబర్ 17 : దసరా పండుగ ఆబ్కారీ శాఖకు కాసులు కురిపించింది. ఈ ఏడాది మద్యం విక్రయాలు ఘననీయంగా పెరిగాయి. పండుగకు రెండు రోజుల ముం దు నుంచి మందుబాబులు మద్యం షాపుల వద్ద బారులు తీరారు. వైన్స్‌లు, బార్లు కిటకిటలాడాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం రూ.120 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కా రీ శాఖ అధికారులు తెలిపారు. మొత్తం 294 వైన్స్, 60 బార్‌షాపుల్లో 5,01,883 బీర్ కేసులు, లిక్కర్ 2,64,553 కేసులు అమ్ముడు పోయినట్లు చెప్పారు.

## కన్వర్షన్ చేయకుంటే పోరాటమే..

### ఎన్పీడీసీఎల్ భవన్ ఎదుట ఆర్టిజన్ల ధర్నా

హనుమకొండ

ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాల్సిందేనని గురువారం హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్ నుంచి నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్(టీవీఏసీ)జాక్ పిలుపు మేరకు 16 సర్కిళ్ల (ఐదు ఉమ్మడి జిల్లాల పరిధి) నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చారు. ఆర్టిజన్స్ వద్దు.. కన్వర్షన్ ముద్దు, ఆర్టిజన్స్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, జేఏసీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు జేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 23,667 మంది కాంట్రాక్టు కార్మికులను - మిగతా3లో





### గ్రూపు రాజకీయాలు చేస్తే

## పొలిమేర దాటనివ్వం

ఎమ్మెల్యేపై ఫిర్యాదుకు అవసరమైతే ఢిల్లీ వెళ్తాం

కాంగ్రెస్‌లో ఇందిరమ్మ కమిటీల చిచ్చు

సీనియర్లను విస్మరించారని నాయకుల కస్సుబుస్సు

ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మురళీనాయక్‌కు తాకిన సెగ

# గ్రూపు రాజకీయాలు చేస్తే పొలిమేర దాటనివ్వం

**నెల్లికుదురు/జఫర్‌గఢ్/బయ్యారం**

కాంగ్రెస్‌లో ఇందిరమ్మ కమిటీలు చిచ్చురేపుతున్నాయి. సీనియర్లను విస్మరించారని నాయకులు కస్సుబుస్సులాడుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మురళీనాయక్‌ను సొంత పార్టీ నేతలే తప్పుపడుతున్నారు. ఇందిరమ్మ కమిటీల ఏర్పా టులో తమను విస్మరించడాన్ని నిరసిస్తూ నెల్లికుదురు మండల కేంద్రంలో గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో ఎవరికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని అన్నారు. ఇండ్లలో కూర్చొని ఇందిరమ్మ కమిటీలు వేయడం దారుణమన్నారు. పార్టీకి ద్రోహం చేసే చర్యలకు పాల్పడితే అవసరమైతే ఢిల్లీకి వెళ్లయినా ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీనియర్లను విస్మరించి, నిన్న, మొ న్న వచ్చిన వారికే చోటు కల్పించారని ఆరోపిస్తూ, ఆయన వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు జఫర్‌గఢ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి గురువారం వినతి పత్రం ఇచ్చారు.

మాజీ జడ్పీటీసీ పట్టపూరి సదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ శ్రేణులకు నామినేటెడ్ పోస్టులు, ఇందిరమ్మ కమిటీల్లో చోటు కల్పిస్తూ అసలైన కాంగ్రెస్ వాదులను పక్కన పెడుతున్నాడని అన్నారు. కడియం తీరు మార్చుకోకపోతే ఆమరణ దీక్షకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తాటికాయల శరత్‌బాబు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్, మండల సీనియర్ నాయకులు బానోత్ లచ్చి రాంనాయక్, బానోత్ భిక్షపతినాయక్, ఓరుగంటి రాజు, కైరిక మల్లయ్య, జఫర్‌గఢ్ మాజీ ఉపసర్పంచ్ నంచర్ల లత, తిరుపతి, మర్రి రమేశ్, ఉల్లి శివరాజ్, కుక్కల ఎల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు సుమన్, రాజు, రాజేందర్, భాస్కర్, అఖిల్, బాబు, ఎల్లయ్య, నర్సయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బయ్యారం మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించిన ఇందిరమ్మ కమిటీలో మహిళా సభ్యుల పేర్లను తనకు సమాచారం లేకుండా ఎంపిక చేశారని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మలారెడ్డి ఆరోపించారు. ఆధిపత్యం కోసం ఆడబిడ్డలను అవమానిస్తున్నారని పేర్కొన్నారు. అందరి సమక్షంలోనే కమిటీ సభ్యుల పేర్లు నిర్ణయించాలని, లేకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లు

**వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు..?**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల :** విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లతో వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వేదికగా మహిళల విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఫెక్ ఐడి లతో ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్, అకౌంట్ లు క్రియేట్ చేసి,లేదా మహిళల సోషల్ మీడియా అకౌంట్స్ ని హ్యాక్ చేసి అసభ్యకర వీడియోలు, ఫోటోస్ పంపుతూ మహిళలు, విద్యార్థినుల వేధింపులు గురి అవుతున్న పిర్యాదులు ఎక్కవ వస్తున్నాయని, అలాంటి వేధింపులకు పాల్పడే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సోషల్ మీడియా వేదికగా ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంకర ఫొటోలు, వీడియోలు పంపిన, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి స్రమస్యలపై జిల్లా పోలీస్ నిఘా ఉంటుందని ఇలాంటి సమస్యలపై



మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా జిల్లా షీ టీమ్ కి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి లేదా వారి అకౌంట్ హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురు పోకిరీలపై కేసు నమోదు చేయడం జరిగిందని,సోషల్ మీడియా వేదికగా కానీ,పని చేసే ప్రదేశాల్లో కానీ, పాఠశాలలో, కళాశాలల్లో మహిళలను , విద్యార్థినులకు వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మహిళలు విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, లేదా షీ టీం నెంబర్ 87126 56425 కి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

## బండ్లగూడలో దారుణం

**హైదరాబాద్ :** తన కూతురిని ప్రేమ పేరుతో లేపుకెళ్లిపోతున్నాడని అడ్డుకున్నందుకు ఓ తల్లిని ప్రేమికుడి ఫ్రెండ్స్ అత్యంత దారుణంగా చితకబాదారు. హైదరాబాద్ నగరం బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న సానియా బేగం భర్త చనిపోయాడు. ఆమెకి నలుగురు కూతుళ్లు కాగా, అందులో ఇద్దరికి వివాహాలు అయిపోయి అత్తవారింట్లో ఉంటున్నారు. ఇక మిగతా ఇద్దరు కూతుళ్లకి పెళ్లి కావాల్సి ఉంది. ఆ ఇద్దరు కూతుళ్లు ఈవెంట్లో జాబ్ చేసుకుంటూ తల్లితో పాటు కలిసి జీవిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉండగా, వాళ్ల ఇంటి సమీపంలో ఉండే హామీర్ అనే వ్యక్తి ఆ ఇద్దరిలో ఒక కూతురిని ప్రేమ పేరుతో ఇబ్బందులు పెడుతూ ఉండేవాడు. ఒకరోజు ఆ అమ్మాయిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిపోతుండగా గమనించిన తల్లి ఆపే ప్రయత్నం చేసింది.గట్టిగా కేకలు పెడుతూ ఇరుగుపొరుగు వారిని సాయం కోసం పిలిచింది. తన కూతురిని ఆ వ్యక్తి అలా తీసుకెళ్లిపోతుండడం చూసి తట్టుకోలేని ఆ తల్లి ఎలాగైనా అతనిని ఆపాలని ఎన్నో ప్రయత్నాలు చేసింది. ఈ క్రమంలో ఆ ప్రేమికుడితో పాటు అతని ఫ్రెండ్స్, బంధువులు తల్లి సానియాపై అత్యంత దారుణంగా దాడి చేసి పారిపోయారు. అయితే.. ఆ అబ్బాయే తన కూతురికి మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడా? లేదా ఆ కూతురే తనంతట తానుగా ఇష్టంతో వెళ్లిందా? అనేది తెలియాల్సి ఉంది.

## కన్వర్షన్ చేయకుంటే పోరాటమే..

-మొదటిపేజీ తరువాయి

ఆర్టిజన్లుగా కన్వర్షన్ చేసిందని, ప్రస్తుతం 19,857 మంది ఉన్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కన్వర్షన్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ప్రకారం జేఎల్, సబ్ ఇంజినీర్లు, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్‌గా కన్వర్షన్ చేయాలన్నారు. విరమణ ఆర్టిజన్స్‌కు కేవలం రూ. 80వేలు, రూ. 84వేల వరకు మాత్రమే వస్తున్నాయని, 20 నుంచి 25 సంవత్సరాల సర్వీసు చేసిన కార్మికులకు అంత చిన్న మొత్తం బెనిఫిట్స్ రావడం బాధాకరమన్నారు. తాజాగా ప్రభుత్వం 3,500 పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రకటించిందని, తమ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు రిక్రూట్‌మెంట్ చేయొద్దని, ఒకవేళ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఆలోచించి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని, లేకపోతే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. అనంతరం సీఎండీ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎంఏ వజీర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, కో కన్వీనర్ నాగరాజు, అరవింద్, కో చైర్మన్ శంకర్, ఫైనాన్స్ సెక్రటరీ సదానందం, జాయింట్ సెక్రటరీ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఐదేళ్ల చిన్నారికి హార్ట్ ఎటాక్

**కరీంనగర్ :** మనిషి ఆయుష్షు గుండెపోట్లతో బేజారవుతోంది. వయసుతో సంబంధం లేకుండా క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అప్పటి వరకు కళ్లెదుటే ఆడుకున్న పాపాయి అకస్మాత్తుగా విగతజీవిగా మారింది. కరీంనగర్ జిల్లాలో ఈ విషాదకర ఘటన జరిగింది.ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన వయసు.. కష్టం, సుఖం అంటే ఏంటో కూడా తెలియని పసితనం. కానీ ఆ పసిప్రాణం గుండె జబ్బుతో బలైంది. అప్పటిదాకా ఆడుతూ పాడుతూ.. ఉల్లాసంగా కనిపించిన చిన్నారి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఇక సెలవంటూ వెళ్లిపోయింది. కరీంనగర్ జిల్లాలో మృతి చెందిన ఐదేళ్ల చిన్నారి గుండె జబ్బుతో చనిపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది.చిరునవ్వులు చిందిస్తూ ఆడుతున్న ఈ చిన్నారి పేరు ఉక్కులు. వయసు కేవలం 5 సంవత్సరాలే. జమ్మికుంటకు చెందిన రాజు-జమున దంపతుల ముద్దుల కూతురు. ముద్దు ముద్దు మాటలు మాట్లడే తనంటే.. కుటుంబ సభ్యులకు ఎంతో ఇష్టం. ఇరుగుపొరుగువారు కూడా పాపను బాగా ముద్దు చేస్తారు. మంగళవారం ఉదయం నిద్రలేచి పాప.. కాసేపు ఆడుకుంది. ఆ తర్వాత అమ్మ వద్దకు వచ్చి తనకు కళ్లు తిరుగుతున్నాయని చెప్పింది. దీంతో పాపను తల్లి స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడ బాలికను పరీక్షించిన డాక్టర్లు.. పరిస్థితి ఆందోళనకరంగా ఉందని హన్మకొండ పెద్ద ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వెంటనే పాపను హన్మకొండకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్లు పరీక్షిస్తుండగానే బాలిక మృతి చెందింది.కాగా, పాపకు గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని.. ఆ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించలేకపోయారని డాక్టర్లు తెలిపారు. అందువల్లే గుండెపోటు వచ్చి ఉంటుందని అనుమానం వ్యక్తపరిచారు. ఎంతో ప్రేమగా పెంచుకున్నబిడ్డ మరణవార్త వినగానే ఆ తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు. గుండెపోటుతో చిన్నారి మృతిచెందిందని తెలియడంతో గ్రామంలో కూడా విషాదఛాయలు అలుముకున్నాయి. అప్పటివరకూ కళ్లెదుటే ఆడుకున్న పాపాయి అకస్మాత్తుగా విగతజీవిగా మారిపోవడంతో.. కుటుంబసభ్యులు గుండె పగిలేలా రోదిస్తున్నారు.

## కొనసాగుతున్న ఐటీ దాడులు

**హైదరాబాద్ :** తెలంగాణపై ఐటీ అధికారులు దృష్టి సారించారు. అన్విత బిల్డర్స్, గూగి ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ సంస్థల్లో సోదాలు గురువారం ఉదయం నుంచి సోదాలు చేస్తున్నారు. ఏక కాలంలో 30 చోట్ల ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.అన్విత బిల్డర్స్ అధినేత అచ్యుత్‌రావు, బొప్పరాజు శ్రీనివాస్, బొప్పన అనూప్ ఇళ్లు, పార్టనర్లు, బంధువు లు ఇళ్లలో సోదాలు ముమ్మరం చేశారు. హైదరాబాద్, భువనగిరి, కొల్లూరు, రాయ దుర్గం, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట సహా తెలంగాణలోని 30 చోట్ల ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు.ఐటీ చెల్లింపుల్లో ఆ కంపెనీ చేసిన అక్రమాలను గుర్తించారట అధికారులు. ఈ క్రమంలో సోదాలు జరుపుతున్నట్లు అధికారుల వెర్షన్.

## హైదరాబాద్ బి.ఆర్.ఎస్వి. రాష్ట్ర ప్రతినిధుల సమావేశానికి హాజరైన నాయకులు.



**రాయపర్తి మండలం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురు వారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బి.అర్.ఏస్.వి రాష్ట్ర ప్రతినిధుల సమావేశం లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం బి.అర్.ఏస్.వి యూత్ నాయకులు.

## బి.ఆర్.ఎస్ మండల ప్రెసిడెంట్ నరసింహ నాయకును పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి మండలం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ డెంగ్యూ జ్వరం తో హన్మకొండ రోహిణి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారిని హాస్పిటల్ లో పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.

## తగ్గేదే లేదంటే తాటతీస్తా ఎస్సై చందర్

### -ఇసుక ట్రాక్టర్ల పై ఉక్కు పాదం మోపిన ఎమ్మార్వో విజయసాగర్



**వర్ధన్నపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఆకేరు వాగు నుండి ఇసుక లోడ్ తో వచ్చే ట్రాక్టర్ల దారిని జేసీబీ తో తొలగించిన వర్ధన్నపేట ఎస్.ఐ చందర్, మరియు ఎమ్మార్వో తహశీల్దార్ విజయ సాగర్. వరంగల్, వర్ధన్నపేట మండలం వ్యాప్తంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై నూతన ఎస్.ఐ చందర్ ఉక్కుపాదం మోపేదిశగా చర్యలు చేపట్టారు. తను ఛార్జ్ తీసుకున్న నాటినుండి ఇప్పటివరకు 8 కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇకనుండి ఆకేరు వాగులో అక్రమంగా ఇసుక తోడాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకనుండి ప్రజలు అక్రమ ఇసుక రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, ఆర్.ఐ ఆసిఫ్, రాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది ఏలీయా తదితరులు పాల్గొన్నారు...

# అక్షరమే ఆయుధంగా నిజాం నిరంకుశత్వం పై పోరాడిన కలం యోధుడు షోయబుల్లాఖాన్

**గార్ల,అక్టోబర్ 17(ప్రజా జ్యోతి) :**
పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన అక్షర వీరుడు షోయబుల్లా ఖాన్ అని టి యు డబ్ల్యు జె (ఐజేయూ) జిల్లా నాయకులు షేక్ బుడాన్ అన్నారు. నిజాం నవాబు కాలంలో అన్యాయాన్ని తన కలంతో రచనల ద్వారా ఎదురించిన అమరుడు షోయబుల్లాఖాన్ జయంతిని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద గురువారం ఐజేయూ మండల అధ్యక్షుడు నేలం శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షోయబుల్లాఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు, పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడుగా తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడిని అన్నారు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు, నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు అని,తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు అని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రూపన్ శంకర్, జిల్లా,మండల నాయకులు రావూరి ప్రశాంత్,వజ్రం నాగేశ్వర రావు,జాన్ ఖాన్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్,జె.వెంకన్న,కె.కుమార్ గౌడ్,యువత తదితరులు ఉన్నారు.



# ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు అందాలి



-జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామ్ చందర్





**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలసి అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే అధికారులపై డిసిప్లినరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలని అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. రుణాలు పొందిన లబ్దిదారులకు సకాలంలో సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునే విధంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ పథకం వల్ల పేదల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. కోపరేటివ్ లేబర్ సొసైటీలు ఐదు ఉండగా ఒకటి ఎస్సి, ఒకటి ఎస్టికి ఉన్నదని, ఎలాంటి కొలెట్రాల్ సెక్యూరిటీ లేకుండా ఎస్సీలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇల్లు లేని నిరుపేద ఎస్సిలకు ఇండ్లు మంజూరు చేయాలని స్పష్టం చేశారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎస్సి కమిషన్ డిసిప్లీనరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుతీరును సమీక్షించిన ఆయన జిల్లా కలెక్టర్ ను, ఎస్పి, అధికారులను అభినందించారు.ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఎస్సి కమిషన్ సంచాలకులు డా సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

# కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన డిఎం&హెచ్ఓ

**గ్రామాలలో వైద్య శిబిరాల నిర్వహణ :**
వాజేడు, ప్రజాజ్యోతి: ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోగల పిహెచ్ సి పరిధిలోని ఏడ్జర్లపల్లి గ్రామంలో గల కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ములుగు జిల్లా డిఎం-హెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య గురువారం సందర్శించి వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి మందుల నిల్వ గురించి ఆరా తీసి ఇప్పటివరకు వైద్యం పొందిన వారి వివరాలను పరిశీలించారు. అలాగే మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో గల అరుణాచలపురం, గణపురం గ్రామాలలో మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ యోహిత ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటుచేసి గర్భవతులను, బాలింతలను, క్షయ, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు ఉన్న వారిని పరీక్షించి మందులను పంపిణీ చేశారు. పరీక్షించుకున్న వారిలో ఒక గర్భవతి రక్తహీనతతో ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాజేడుకు తరలించారు. అలాగే అరుణాచలపురం గ్రామానికి చెందిన పేషంటును మెరుగైన వైద్యం కొరకు ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామాలలో వైద్య పరీక్షలు చేయించుకున్న క్షయ వ్యాధిగ్రస్తులకు, మధుమేహం, రక్తపోటు ఉన్న వారికి నెలసరి మందులను అందజేసి ఆశ కార్యకర్తల ద్వారా ప్రతి నెల వారి ఇంటికి మందులను పంపుతామని వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ అనుష, ఏఎన్ఎం సత్య నాగవేణి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**-ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు**

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**
నర్సంపేట పట్టణ మహాసభ పట్టణ నాయకురాలు బిట్ర స్వప్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ముఖ్యఅతిథిగా హాజరైన నలిగంటి రత్నమాల మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత పేరిట అనేక వాగ్దానాలు చేసి వాటి అమలులో విఫలమయ్యారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం మనువాద భావాజాలంతో మహిళా హక్కులను కాలరాస్తుందని అన్నారు, సమాజంలో మహిళలకు రాజకీయ సామాజిక తమ వంతు పాత్ర పోషించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు, దేశవ్యాప్తంగా మహిళలపై హింస తీవ్రంగా పెరుగుతుంటే వాటిని అరికట్టాల్సినటువంటి ప్రభుత్వాలు రక్షణ చట్టాలను తీసుకొచ్చి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఆ చట్టాలను నిర్వరిస్తున్నారని విమర్శించారు, దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు అందరినీ ఐక్యం చేసి మహిళా హక్కులే మానవ హక్కులని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు, మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాలు




పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మహిళలను అన్ని రంగాల అభివృద్ధి చేయాలని, మహిళా హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం మహిళలు అందరూ పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమా,పట్టణ నాయకులు ఎండి ఫరీదా,ఉదయగిరి నాగమణి, తాళ్లపెల్లి ప్రవళిక, లక్ష్మి, పాశం శ్రీలత ,జెట్టి విజయలక్ష్మి,శీలం యాకలక్ష్మి,ఇప్ప సమత,సరిత,మౌనిక, ప్రియాంక, తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా బాస్ గా సంజీవరెడ్డి పేరు తెరపైకి

**కేసముద్రం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి పేరు పరిశీలనలో ఉన్నదని విశ్వసనీయ సమాచారం.40 సంవత్సరాల నుండి రాజకీయాలలో కొనసాగుతూ ప్రస్తుత కేసముద్రం మార్కెట్ చైర్మన్ గా ఉన్న సంజీవరెడ్డి పేరు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలిస్తున్నారు.ప్రస్తుత డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డికి రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయి పదవి ఇచ్చే ఆలోచనలో ఉన్నందున జిల్లా పార్టీని నడిపే సత్తా ఉన్న నాయకుడిగా సంజీవరెడ్డి పేరు ఉంది.అంతే కాకుండా డోర్నకల్,మహబూబాబాద్ ఇల్లందు నియోజకవర్గాలలో పట్టు కూడా ఉంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా మరియు పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేయడం జరిగింది.ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి అత్యంత సన్నిహితులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కూడా పేరు పెట్టి పిలిచే వ్యక్తులలో సంజీవరెడ్డి ఒకరు అంతేకాకుండా మంత్రివర్యులు సీతక్క,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కూడా అత్యంత సన్నితంగా ఉంటూ జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుంది.మహబూబాబాద్ జిల్లా



రాజకీయాలలో అజాతశత్రువుగా అందరి నోట్లో నాలుకగా ఉంటూ కష్టం వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటూ అందరిని సమన్వయ చేసే వ్యక్తిగా పేరున్న సంజీవరెడ్డి జిల్లా రాజకీయాలలో వర్గాలకు తావు లేకుండా పార్టీని ఏకతాటిపై నడిపించే వ్యక్తిగా సంజీవరెడ్డి ఉండడం చేత జిల్లా అధ్యక్ష పదవి అతనిని వరించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# భారతీయ జనతా పార్టీలో 50 కుటుంబాలు చేరికలు

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురంమండలం,మంగళవారిపేట గ్రామానికి చెందిన 50 కుటుంబాలు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వివిధ పార్టీలకు చెందిన నాయకులు మరియు మహిళలు బీజేపీలో చేరిక.భారతీయ జనతా పార్టీ ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోత్ రాజుఅధ్యక్షతన, ఖానాపురం మండల బి ఆర్ఎస్ నాయకులు రాదారపు అశోక్, సహదేవ్, మంగళవారిపేట గ్రామ నాయకులు గిరిబాబు, శ్రీకాంత్, రమణయ్య, శ్రీను, చంద్రయ్య, పాపయ్య, వెంకన్న, చిరంజీవి, కొమ్మాలు, వేణు, రమేష్, ఉపేందర్, భరత్, సమ్మక్క, లచ్చమ్మ, నాగలక్ష్మీ, రాధ, ఎలేంద్ర, రజిత, హైమ, నాగమణి, స్వరూప, ఎల్లమ్మ, సరోజన, వీరలక్ష్మి తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సభ్యత్వ ప్రముఖ్ పాపారావు, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.ఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, వారికి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపుడి రాధాకృష్ణ, ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, సీనియర్ నాయకులు యాకసాయన్న,





పాపయ్య,ఎర్ర కళ్యాని, బీజేవైఎంజిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, బీజేవైఎంజిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, బీజేవైఎంజిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,గోంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే నిర్మించాలి

**-సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శిమారపెల్లి మల్లేష్**



**టేకుమట్ల అక్టోబర్17 ప్రజాజ్యోతి న్యూస్ :**
మండల కేంద్రంలో ఎంఆర్ఓ మరియు ఎంపీడీవో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు నిర్మాణ పనులను ప్రారంభించ లేదు అని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిర్మాణపనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. శాశ్వత బిల్డింగ్ సౌకర్యం లేక అధికారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారనివారు అన్నారు. తక్షణమే టెండర్ నుపిలిచి పనులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రాంరామ్ చందర్ మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కసర వేణికుమార్ పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి ఒకరికి గాయాలు




**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామానికి చెందిన దోమల రమేష్ 30 సంవత్సరాలు మరియు ముల్కల .లక్ష్మీనారాయణ అను ఇద్దరు ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్తుండగా ఎల్ అండ్ టీ రోడ్డు వద్దకు రాగానే అప్పుడే సూరారం వైపు నుండి కుదురుపల్లి వైపు వెళు _న్న TS-16-UD-1899 గల ఇసుక లారీ అతివేగంగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ను ఢీకొట్టగా దోమల రమేష్ లారీ ముందు టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న ముల్కల. లక్ష్మీనారాయణ తలకు దెబ్బలు తగలగా మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక హాస్పిటల్ కు తరలించారు. లారీ డ్రైవర్ నిజామాబాద్ కు చెందిన సరికేల. గంగాధర్ గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# గోదావరి నదికి హారతి



**కాళేశ్వరం అక్టోబర్17(ప్రజాజ్యోతి) :**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో పౌర్ణమిని పురస్కరించుకొని గోదావరి నదికి హారతి ఇచ్చారు. దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఆలయ పూజారులు వేద పండితులు కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో ఆలయం నుండి వెళ్లి గోదావరి నది ఘనంగా హారతి ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ మాజీ ధర్మకర్త శ్యాంసుందర్, వేద పండితులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు, భూపాలపల్లి సేవా సమితి, అన్నమయ్య సేవసమితి కరీంనగర్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



**దేవరప్పుల అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):-**
దేవరప్పుల మండల కేంద్రానికి చెందిన ఎస్ఎఫ్ఐ నేతలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామరాజు పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ, చందన, స్నేహ, నవ్య, శ్రావణి, తదితరులున్నారు.

## భారత్ బాలరక్ష సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**వాజేడు, ప్రజాజ్యోతి:**
భారత్ బాలరక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వారు ప్యూర్ ప్లే సంస్థ ఆర్థిక సహాయంతో ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన 50 పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు, స్వాతంత్ర్య పోరాట యోధుల, దేశభక్తుల జీవిత చరిత్రలు, శాస్త్ర సాంకేతిక రంగాలు, జానపద కథలు, ఆంగ్ల కథల పుస్తకాలు, పర్యావరణం, ఆరోగ్యం తదితర విషయాలకు సంబంధించిన గ్రంథాలయ పుస్తకాలను గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అదనపు సమాచారం కోసం సంస్థ ఆధ్వర్యంలో అందించిన పుస్తకాలను వినియోగించుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. . ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, కోకిల శ్రీరంగం, అమ్మాజిరాణి, జర్పుల వస్య, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బెడద తప్పేదెప్పుడు

**గార్ల, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి) :**
గార్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి.గార్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరి పైన దాడి చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా మున్సిపాలిటీల్లో కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాల పై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు. జిల్లాలో దాదాపుగా ప్రతి గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు కుక్కలు ఉన్నట్లు సమాచారం.

**మూగజీవాలపై దాడి..**
మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల దాడిలో పలువురికి చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు మృత్యువాత పడ్డ సంఘటనలు సైతం ఉన్నాయి. వారం రోజుల క్రితం మండలంలో పలు గేదెలు, ఆవుల పై కుక్కలు దాడి చేశాయి. సంబంధిత గేదెలు వికృత చేష్టలకు



పాల్పడుతూ దారిన వెళ్లే జనం పైన దాడులు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. కుక్కలు దాడి చేయడం వల్ల పదుల సంఖ్యలో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నట్లు అంచనా ఉంది.

**బయపడుతున్న జనం..**
కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపోవడంతో కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నాయి. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి పై కుక్కలు దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.త్వరగా కుక్కలను పట్టించాలని గార్ల మండల ప్రజలు కోరుతున్నారు.

# దళితులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలి డిమాండ్

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**
నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జన్ను స్వరూప ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారం చేసుకుంటున్న జీవనం సాగిస్తున్న క్రమంలో కట్కూరి రాజిరెడ్డి తన స్వంత ట్రాక్టర్ తో మొరం లోడుతో వెళ్తున్న క్రమంలో డబ్బా పక్కనుండి వెళ్తుండగా డబ్బాలు ఢీకొట్టడం జరిగింది. దానికి డబ్బా పగులగా ఇట్టి విషయంపై ఇరువురు పెద్దమనుషులు సమక్షంలో డబ్బా నష్టపరిహారంగా 2500 చెల్లించాలని పెద్దలు చెప్పగా మధ్యవర్తిగా నమిండ్ల అనిల్ ఉండగా నెల రోజులుగా ఫోన్లు చేస్తుంటే ఎత్తగా పోగా ఆ తరువాత జన్నుస్వరూప నమిండ్లఅనిల్ కలిసి మర్యాదపూర్వకంగా రాజిరెడ్డి ఇంటికి పోగా డబ్బుల కోసం మా ఇంటికి వచ్చే దమ్ము మీకుందా రా అంటూ మాదిగ లంజాకొడకా మాదిగ లంజా ముండా మా ఇంటికి వస్తారా అని నా నవ్వుతూ చెప్పుతో కొట్టడం జరిగింది. ఈ విషయంపై 11/10/2024 రోజున గ్రామ పంచాయతీ వద్ద మాట్లాడుకుంటున్న క్రమంలో దౌర్జన్యంగా ఒరేయ్ మాదిగ లంజా కొడకా నీళ్లు గాని కళ్లపట్టి విపరీతంగా కొట్టినారు. దాడి చేసిన వారు కట్కూరి రాజిరెడ్డి. వట్టే రవి కిరణ్ రెడ్డి వడ్డే శ్రీనివాసరెడ్డి దోనకొండ కర్ణాకర్ రెడ్డి వీరందరూ అనిల్ విపరీతంగా కొట్టి దాడి చేయడం జరిగింది ఎప్పటికైనా చంపుతామని ఆయుధాలతో వెంటాడుతూ బెదిరిస్తున్నారు. అందులో ప్రధానంగా రాజిరెడ్డి గతంలో మంద మధుకర్ దళితుని మాదిగ వాడలోకి పోయి మధుకర్ నువ్వు విపరీతంగా రాడ్లతో దాడి చేయడం జరిగింది. 12/10/2024 నల్లబెల్లి మండలంలోని కానారావుపేట గ్రామంలో కలకోటి గణేష్ కలకోటి అశోక్ కలకోటి రాజేష్ సూరమ్మ పద్మలు దసరా పండుగ సందర్భంగా డప్పు కొట్టుకుంటూ జమ్మి చెట్టు క్రమంలో ఘనరావుపేట గ్రామ శివారు పోచమ్మ గుడి దగ్గర గల సిసి రోడ్డు మీద డప్పులు కొట్టుకుంటూ నిలబడిన దళిత మాదిగ యువకులపై అకారణంగా రాడుతో పసుల తరుణ్ పసుల సహదేవ్ యాదవులు అరే మాదిగ లంజా కొడుకుల్లారా అని బూతులు తిడుతూ రాడుతో దాడి చేయగా గణేష్ కు తలపై ఎడమ వైపు భాగంలో దెబ్బ తగిలింది. అశోక్



కు ఎడమ భుజంపై దెబ్బలు గాయం అయింది. రాజేష్ కు దెబ్బలు బాగా తగిలాయి. సూరమ్మ పద్మలను మాదిగ లంజల్లారా అంటూ నానా బూతులు తిట్టినారు దాడి చేసినారు. ఉప్పరపల్లి కానరావుపేట గ్రామాలలో దళిత మాదిగలపై దాడికి పాల్పడిన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీయాక్ట్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దళితరత్న కల్లెపల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉద్దేశించి.ఇటీవల ఈ గ్రామాలకు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా సిపి, విజ్ఞప్తి చేస్తున్నాం ఈ గ్రామాలలో ప్రత్యేక అవగాహన క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు. సిద్ధు అనిల్ కమల్ నరేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

**భీమదేవరపల్లి అక్టోబర్ 17 ప్రజా జ్యోతి :**

తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మండలంలో బాణాసంచా దుకాణాలు దరఖాస్తు చేసుకునే వారు పలు అనుమతి పత్రాలను పొందాలని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య తెలిపారు.దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 23వ తేదీలోపు దరఖాస్తు





చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు . ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సైలు తెలిపారు.

# కొదమ సింహం కొమరం భీమ్ పోరాట యోధునికి ఘన నివాళి

**డోర్నకల్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

భూమికోసం, భుక్తి కోసం, ఆదివాసి హక్కుల కోసం, నిజాం రజాకర్ల నియంతృత్వంపై పోరాడి అమరుడైన మన్యంవీరుడు కొమరం భీంనకు 84వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీనువాస్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం రాజులకు వ్యతిరేకంగా ఎదురొడ్డిన ధైర్యం కొమరం భీమ్ దే అన్నారు.జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసులను ఏకం చేసి హక్కుల కోసం పోరాటం చేసిన మహా నాయకుడని వారు తెలిపారు. అలాంటి మహానాయకుని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తను చేసిన కృషి ఎనలేనిది వివరించారు.



అలాంటి మహా నాయకుని స్మరించుకుంటూ అతని అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు అన్నేగాని శ్రీనివాస్,దబ్బాముత్యాలరావు, చిర్ర శ్రీను,యువనాయకులు దబ్బాఅజయ్ కుమార్, దబ్బా రాము తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసినమేకల వీరన్న యాదవ్

**కేసముద్రం, అక్టోబర్ 17( ప్రజాజ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో గురువారం టిపిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ బలోపేతానికి మంచి యువ నాయకుడు వచ్చినందుకు చాలా సంతోషపడుతున్నానని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు సంక్షేమ పథకాలు ప్రజలలో తీసుకెళ్లడంలో నూతనంగా ఎన్నికైన టిపిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ ముందుకు తీసుకెళ్తాడని యువతను కాంగ్రెస్ పార్టీ సైనికులుగా తయారు చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. మునుముందు ఏమి కావాలన్నా నేనున్నా నీకు అంటూ భరోసా ఇచ్చారు ఇందులో భాగంగా మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడిగా ఓబీసీ వారికి ఇవ్వాలని కోరడం జరిగింది దానికి పిసిసి అధ్యక్షులు సానుకూలంగా స్పందించారని దానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మేకల వీరన్న యాదవ్ పేర్కొన్నారు.



# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**వర్ధన్నపేట అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**

హనుమకొండ జిల్లా అయినవోలు మండలం లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నందనం సొసైటీ వైఎస్ చైర్మన్, పెరుమాండ్ల గూడెం వాస్తవ్యులు తక్కల్లపల్లి చందర్ రావు పెద్ద కోడలు తక్కల్లపల్లి శ్వేత మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి ఇంటికి వెళ్లి శ్వేత బౌతికదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించరు. శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గుజ్జ గోపాలరావు, మార్గం బిక్షపతి, గుజ్జ సంపత్ రెడ్డి, కంకర శ్రీను, పూర్ణచందర్రావు, కటుకూరి రాజు, తంపుల మోహన్ తదితరులు పాల్గొన్నారు...



# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయక నిధి



**టేకుమట్ల అక్టోబర్17 ప్రజాజ్యోతి న్యూస్ :**

మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన అల్లకొండ కొమురయ్య అనారోగ్యంతో (కిడ్నీ సంబంధిత వ్యాధి) హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా హాస్పటల్ ఖర్చులకు డబ్బులు లేక నిస్సహస్థితిలో ఉండడాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఆ విషయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనేస్పందించిన ఎమ్మెల్యే 2.50లక్షలు మంజూరుచేయించి ఆ కుటుంబానికిఅండగా నిలిచి.ఎల్ఓసి చెక్కునుబాధిత కుటుంబానికి అందజేశారు. మండలంనుంచి ఇప్పటికే అనేక మంది సీఎం సహాయనిది ద్వారాలబ్ధి పొందారని. నిరుపేదలకు ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధివరంలాంటిదని అన్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థిక సాహయం అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు దృష్టికి తమసమస్యను తీసుకువెళ్లి. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన సతీష్ గౌడ్ కి కొమురయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంటజిల్లాకాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతులశ్రీనివాస్ తదితరులుఉన్నారు.

# కమలాపూర్ మండల కేంద్రంలో దొంగల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.



**హనుమకొండ జిల్లా కమలాపూర్ అక్టోబర్ 17( ప్రజాజ్యోతి ):**

ఈ సంవత్సరం జూలై 23వ తారీఖున రాత్రి సమయంలో కమలాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో గల ఒక ఇంట్లో నుండి ఒక వృద్ధ మహిళ బయటికి వచ్చే క్రమంలో మాటేటి రమేష్ అను అతడు వృద్ధురాలు నివసిస్తున్న ఇంటి పక్కన గల కంగన్ హాల్ గద్దె పైనుండి లోపలికి దూకి వృద్ధ మహిళ మెడలో నుండి సుమారు 3 తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించడం జరిగింది. అట్టి సమయంలో మొగిలిచర్ల ప్రశాంత్ బయట ఉండి ఎవరొస్తున్నారు అన్నది గమనించుకుంటూ అతనికి సహకరించాడు. ఆ తర్వాత అట్టి బంగారం ను అమ్మి లబ్ధి పొందాలని విషయంలో సహకరించిన పల్లెపు లక్ష్మీనారాయణ మరియు వెనిశెట్టి పున్నం చందర్ లను మరియు రమేష్,ప్రశాంత్ లను ఈరోజు ఉదయం 10 సమయమున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గూడూర్ ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకొని వారి వద్ద నుండి 29 గ్రాముల కరిగించిన బంగారపు ముద్ద మరియు 20వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని పై నలుగురిని రిమాండ్ కు తరలించనైనద నీ సిఐ హరికృష్ణ తెలిపారు.


# మృతుడికి నివాళులు అర్పించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):-

మండలంలోని కొలుకొండ గ్రామానికి చెందిన బొనగిరి చెంద్రయ్య (70) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఏల్లేశ్, ఆలకుంట్ల యాదగిరి, ఇంటి మల్లారెడ్డి, కుతాటి నర్సింహులు, మహమ్మద్ ఖాసిం, కోతి ప్రవీణ్, ఏల సుందర్, గొడుగు మల్లికార్జున్, వంగ అర్జున్, కాడబోయిన యాదగిరి, బొట్టు ఇంద్రస్వామి, తాటిపెల్లి మహేష్, కాశబోయిన నగేష్, కన్నెబోయిన నర్సయ్య, బానోత్ రాజన్న, యువజన నాయకులు నలుగురి పరుశరాములు, బాషపెల్లి రాజు, చింత నరేష్, బానోత్ ఆంజనేయులు తదితరులున్నారు.

# విజయ దుర్గా మాత



జనగామ జిల్లా అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ):-

జనగామ పట్టణానికి సంబంధించిన దుర్గమ్మ పండుగ సందర్భంగా శ్రీ విజయ దుర్గా మాత అమ్మవారిని దర్శనం చేసుకున్న చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త జేపీసీ రాష్ట్ర నాయకులు ఆకుల సతీష్ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.


# చదువుకున్న పాఠశాలకు మైక్ సెట్ అందించిన పూర్వ విద్యార్థులు

భీమదేవరపల్లి అక్టోబర్ 17 ప్రజా జ్యోతి

గ్రామీణ పాఠశాలలో చదువుకొని ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడిన కొందరు వ్యాపారంలో స్థిరపడిన కొందరు పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. కొత్తకొండ 98 వ సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు కొత్తకొండ ప్రభుత్వ పాఠశాలకు బ్లూటూత్ గల మైక్ సెట్ ని అందజేశారు. గురువారం మండలంలోని కొత్తకొండ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజుల క్రితం 98వ సంవత్సరం పూర్వ విద్యార్థుల సదస్సు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో విద్యార్థుల సౌకర్యార్థం ప్రధానోపాధ్యాయురాలు సునీతరాణి కోరిక మేరకు మైక్ సెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 98 వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు





-కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

-రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే సహించేది లేదు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి అక్టోబర్17( ప్రజా జ్యోతి ) :

రైతుల పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని సొసైటీ ఆధ్వర్యంలో మల్లంపల్లిలో, తొర్రూరు సొసైటీలు,ఐకెపిల ఆధ్వర్యంలో అయ్యంగారి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఎస్సినీ రెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, సీ గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంత అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల చైర్మన్లు గోనే మైసిరెడ్డి, బొబ్బల అశోక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, డి ఆర్ డి ఓ పి డ వసంత, డి సి ఎస్ ఓ సరస్వతి, డి సి ఓ రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం పిట్టల నరేందర్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు గిరగాని సుధారాణి, మండల కార్యదర్శి ప్రమీల, తొర్రూరు సొసైటీ సీఈఓ మాసంపల్లి రణధీర్, పాలకుర్తి సొసైటీ అకౌంటెంట్ మధుకర్ రావు, సిసి కారుపోతుల వెంకటేశ్వర్లు తో పాటు సొసైటీల డైరెక్టర్లు సుధాకర్, ప్రభాకర్, చింతం వెంకన్న, ఐకెపి సీఏలు, సొసైటీ, ఐకెపి సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# డిసిసి రేసులో గంట సంజీవరెడ్డి ..!


-40 సంవత్సరాలుగా రాజకీయ జీవితం

-రాజకీయ సమీకరణాలపై అవగాహన.. జిల్లాపై పూర్తి పట్టు

-ఈసారి కేసముద్రం మండల వాసికి దక్కనున్న డిసిసి అధ్యక్ష పీఠం

కేసముద్రం,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :

మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులుగా గంట సంజీవరెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.కాంగ్రెస్ పార్టీ జిల్లాల అధ్యక్షులు నియామకాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్, ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేరు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉన్నదని సమాచారం. 40 సంవత్సరాల నుండి రాజకీయాలలో కొనసాగుతూ ప్రస్తుత కేసముద్రం మార్కెట్ చైర్మన్ గా ఉన్న సంజీవరెడ్డి పేరు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించారని సమాచారం.ఎందుకంటే గత డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయి పదవి ఇచ్చే ఆలోచనలో ఉన్నందున జిల్లా పార్టీని నడిపే సత్తా ఉన్న నాయకుడిగా సంజీవరెడ్డికి పేరు ఉంది. డోర్నకల్, మహబూబాబాద్, ఇల్లందు నియోజకవర్గాలలో పట్టు కూడా ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా మరియు పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేశారు.సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేరు పెట్టి పిలిచే వ్యక్తులలో సంజీవరెడ్డి ఒకరు.అంతేకాకుండా మంత్రి సీతక్క,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మరియు పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి కూడా అత్యంత సన్నితంగా



ఉంటూ పార్టీ జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడంలో,జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుంది, గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 10 సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షులుగా 20 సంవత్సరాలు కల్వల గ్రామ సర్పంచ్ గా,సింగిల్విండో చైర్మన్ గా, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సేవలు చేసి ప్రస్తుత మార్కెట్ చైర్మన్ గా కొన సాగుతూ ఇంతకంటే పెద్ద అనుభవాలు కూడా ఎవరికిలేవు.మహబూబాబాద్ జిల్లా రాజకీయాలలో అజాతశత్రువుగా అందరి నోట్లో నాలుకగా ఉంటూ,కష్టం వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటూ అందర్నీ సమన్వయ చేసే వ్యక్తిగా పేరున్న వారు సంజీవరెడ్డి.జిల్లా రాజకీయాలలో వర్గాలకు తావు లేకుండా పార్టీని ఏకతాటిపై నడిపించే వ్యక్తిగా సంజీవరెడ్డి ఉండడం చేత జిల్లా అధ్యక్ష పదవి అతనిని వరించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.. మరి త్వరలో డిసిసి అధ్యక్ష పదవి పీఠం కైవసం చేసుకోబోతున్నారా వేచి చూద్దాం..

# బిజెపి సభ్యత్వానికి యువత ఆసక్తి

**- డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**

**- ప్రతి పోలింగ్ బూత్ లలో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు చేయాలి**

**ఆత్మకూరు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**

బిజెపి సభ్యత్వానికి యువత ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీ, ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీ లు తెలంగాణ అభివృద్ధిని కుంటు పడేలా చేశాయన్నారు. 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యం తో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు యువకులు చాలామంది ఉత్సాహం చూపు తున్నారు. ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో యువకుల దగ్గరికి వెళ్లి హిందూ ధర్మ రక్షణ కోసం కంకణం



కట్టుకున్న బీజేపీకి సపోర్ట్ గా ఉండాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బలవంతుల రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బయ్య పైడి, ఓబిసి హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రావణ్ కుమార్, మాజీ జడ్పిటిసి టీంగిలికారి సత్యనారాయణ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

**-వర్ధన్నపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ చాడా మరియ సురేఖ**

**వర్ధన్నపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ సభల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చాడ మరియా సురేఖ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ కార్యకర్తలను కమిటీగా ఏర్పాటు చేసుకొని ఇందిరమ్మ కమిటీలని చెబుతున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రావాలంటే గ్రామాల్లో గ్రామసభ ఏర్పాటు చేసి, లబ్ధిదారులను స్థానిక ఎంపీడీవో, ఎమ్మార్వో మరియు గ్రామస్థాయి అధికారుల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి. కానీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేయడం విడ్డూరమన్నారు.గతంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి అనేక అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడ్డారని. ఇప్పుడు కూడా కాంగ్రెస్ నాయకులను కమిటీలో చేర్చి పాత పరిస్థితే తీసుకురావొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో అనేక అక్రమాలు చోటు చేసుకోగా. కొత్తగా మరోసారి కుచ్చుటోపీ పెట్టి



దోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ జోక్యం ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని. గ్రామ సభలు ఏర్పాటుచేసి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని లేదంటే టిడిపి మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా గుప్త నిధుల తవ్వకాలు..!





**-బడా నాయకుల హస్తం ఉన్నట్లు ప్రచారం..!**

**దామెర, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**

దామెర మండలం పులుకుర్తి శివారులో గత వారం రోజుల క్రితం గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు. పులుకుర్తి శివారులోని మాల కుంట దగ్గరలోని గుట్ట పైన లక్ష్మి నర్సింహా స్వామి, ఆంజనేయ స్వామి రాతిపై చెక్కిన విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలను కాకతీయుల కాలంలో బండ రాళ్లపై చెక్కారు. ఈ విగ్రహాలకు చిన్న గుడి నిర్మించారు. కొన్ని రోజుల క్రితం భక్తులు పైకి ఎక్కడానికి వీలుగా దాత ఒకరు మెట్లు నిర్మించారు. కాకతీయుల కాలంలో పులుకుర్తి శివారులోని గుట్టలను కలుపుకొని పెద్ద రాతి కట్టడం ఉండేది. ఆ రాతి కట్టడం లోపల ఈ ఆలయం ఉండటంతో ఇంత కాలం ఎవ్వరు ఈ ఆలయం వద్దకు వెళ్ళలేదు. అక్కడ దేవతల విగ్రహాలు ఉన్నాయని కేవలం గ్రామంలోని కొద్దీ మందికి మాత్రమే తెలుసని కొందరు గ్రామస్తులు చెపుతున్నారు. ఎంతో ఎత్తులో గుట్ట పై, గ్రామానికి చాలా దూరంలో ఉన్న ఈ ఆలయం వద్ద చాలా రోజులుగా తవ్వకాలు జరుపుతూ ఉన్నట్లు ఆనవాలు కనిపిస్తున్నాయి. బాంబులతో బ్లాస్టింగ్ చేసి, విగ్రహాల చుట్టూ పెద్ద పెద్ద గుంతలు తీశారు. పక్క రైతు వ్యవసాయ భూమిలో దుండగులు వాడిన గడ్డ పారలు వదిలి వెళ్లినట్లు తెలుస్తుంది. చాలా రోజులుగా దుండగులు అక్కడ తవ్వకాలు జరిపిన సమయంలో భోజనాలు చేసిన ప్లేట్లు, వాటర్ బాటిల్స్, సిగరెట్టు పాకెట్స్ ఆలయ చుట్టు పక్కల పడేసి ఉన్నాయి. పోలీసులు గ్రామంలోని కొంత మందిని విచారించినట్లు తెలిసింది. ఈ తవ్వకాల్లో దుండగులకు కావలసిన వస్తువులు దొరికిన తరువాత అనుమానం రాకుండా రాళ్లు, మట్టితో పూడ్చిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఈ తవ్వకాల్లో గ్రామానికి చెందిన బడా నాయకుల హస్తము ఉందని జోరుగా ప్రచారం సాగుతుంది. బడ నాయకుల హస్తం ఉండడంతో పోలీసులు కేసును క్లోజ్ చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎస్సై వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాలకుర్తి: అక్టోబర్ 17( ప్రజా జ్యోతి) :**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గాదెపాక సోమయ్య (80) గత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబనికి గురువారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య మృతుడి కుటుంబన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో మృతిడి భార్య గాదెపాక సూరమ్మ, ఎడవెల్లి సుభాష్, రెహమాన్, ఎడవెల్లి వెంకన్న, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక నర్సయ్య, ఎడవెల్లి ఐలయ్య, ఎడవెల్లి కుమార్, గాదెపాక శ్రీధర్, గాదెపాక ప్రణయ్ కుమార్, ఎడవెల్లి సంపత్, గాదెపాక రంజిత్, గాదెపాక ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గీత ఆశ్రమం 79 వ వార్షికోత్సవం



**టేకుమట్ల అక్టోబర్17 ప్రజాజ్యోతి న్యూస్ :**

మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామంలో గీత ఆశ్రమంలో (పూర్ణానందఆశ్రమం) ఆషాడశుద్ధ పౌర్ణమి కార్యక్రమం నిర్వహించారు. అట్టి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు భగవద్గీత పారాయణం చేసి భగవద్గీత మీద ప్రవచనం చేసినారు. అందులో భాగంగా కార్యక్రమం నిర్వాహకులు అయినటు వంటి మార్క. శరత్ బాబు మాట్లాడుతూ గీతాశ్రమంసెప్టెంబర్29 1946వ సంవత్సరంలో చిదానంద స్వాముల వారి ఆధ్వర్యంలో ప్రారంభించ బడి1969 వరకు నిరాటంకంగా కొనసాగి ఆతర్వాత కుందనపల్లి వాస్తవ్యులకు పూర్ణానంద స్వాములవారు వ్యవస్థీకరించడం జరిగింది. ఆనాటి నుంచి ప్రతి సంవత్సరము పౌర్ణమి రోజున కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. తదనంతర కాలంలో రంగ దాస ఆశ్రమ నిర్వాహకులు పీఠాధి పతులు అయినటు వంటి నిర్మలానందస్వాముల వారి ఆధ్వర్యంలో వారి వద్దశిష్యరికం చేసి ఉపదేశంపొంది వారి అనుగ్రహ దీవెనలతో ఈరోజున 79 వపౌర్ణమి కార్యక్రమం ఘనంగా భక్తులందరి సహకారంతో నిర్వహించి అన్న ప్రసాదంపెట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోభక్త బృందం మార్గశరత్ బాబు, నేరెళ్లరామకృష్ణ, కదం రాజేశ్వరరావు, గ్రామప్రజలు తదితరులు పాల్గొని స్వామీజీల ఆశిస్సులు ఆశీర్వాదం పొందారు.

## ములుగు జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ గా బానోత్ రవి చందర్ నియామకం

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):



ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన బానోత్ రవి చందర్ ను గురువారం ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా బానోత్ రవి చందర్ మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్యకు, ములుగు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు అహర్నిశలు కష్టపడుతూ నిర్వర్తిస్తానని తెలిపారు.

## ప్రభుత్వానికి తమ వంతుగా సహకరిస్తాం

- ఆలయాలతో గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మికత

- కిసాన్ పరివార్ సీఈవో వివేక్



మరిపెడ,అక్టోబరు 17(ప్రజా జ్యోతి) :

సిరోల్ మండలం ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిసి తమవంతుగా నీటి వసతి ఏర్పాటుకై పైప్ లైన్ నిర్మాణానికి, కాంపెల్లి జడ్పీపీఎస్ అభివృద్ధికి ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు కిసాన్ పరివార్ సీఈవో వివేక్ తెలిపారు. గురువారం ఆయనమహబూబాబాద్ జిల్లా సిరోల్ మండలంలోని పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని కాంపెల్లి జడ్పీపీఎస్, ఏకలవ్య పాఠశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా కాంపెల్లి పాఠశాలలో సమస్యలు తెలుసుకుని రూ.3లక్షలు అందిస్తామని ప్రకటించారు. పాఠశాలలో వాటర్ ప్లాంట్, రంగులకు, ఫ్యాన్లు, స్టేజీ రూఫ్ టాప్ తదితర మౌలిక సదుపాయాలకు ఏడాదిలోపు దశల వారీగా సదరు నగదు అందిస్తామన్నారు. ఆలయాలలో గ్రామాల్లో ఆధ్యాత్మికత.. ఆలయాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్మాత్మిక వాతావరణం ఏర్పాడుతుందని కిసాన్ పరివార్ సీఈవో వివేక్ అన్నారు. గురువారం ఆయన సిరోల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి వారి వంతుగా రూ.50వేలు అందించారు. అంతేకాకుండా ఆలయ ప్రాంగణంలో బోరు, చేతిపంపు ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. అనంతరం దోర్నకల్ మండలానికి చెందిన జర్నలిస్టు వస్రాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. సత్రాంకు హైదరాబాద్ లో మెరుగైన వైద్యం అందిస్తామని, తక్షణ సాయం కింద రూ.10వేలు ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో సీరోల్ ఇన్చార్జి బానోత్ విష్ణునాయక్, మేనేజర్ హరిబాబు, సీహెచ్ గణేష్, ఏదెల్లి వెంకన్న, రామ్మూర్తినాయక్, శివ వర్మనాయక్, రంగన్న గౌడ్, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షోయబుల్లా ఖాన్ 104వ జయంతి వేడుకలు

కొత్తగూడ అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :



పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువలు కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ అని,మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వరిల్లుతున్న ప్రస్తుత తరుణంలో ఆయన పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉంది అని,ఆయన బోధించిన సమభావన స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రము లో షోయబుల్లా ఖాన్ 104 వ జయతి నీ పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల కేంద్రంలో నీ బురుగుంపు ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయూ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకొని ప్రభుత్వోద్యోగంలో చేరకుండా ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని షోయబ్ ఎంచుకున్నారు అని,జీ హుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమే గాకుండా పదిమందిని చైతన్యపరిచేందుకు ఈ రంగమే గొప్పదని తలిచిండు అని 'తేజ్' రాయత్, ఇమ్రోజ్, అనే పత్రికలను స్థాపించి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో పాటు బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలంటూ ధైర్యంగా కథనాలను రాసి, కాసిమ్ రజ్వీ, ఆయన నేతృత్వం వహిస్తున్న సంస్థ 'ఇత్తెహాదుల్ ముస్లిమీన్' ప్రచారంలో పెట్టే రెచ్చగొట్టే ప్రసంగాలను ఎండగడుతూ వ్యాసాలు, సంపాదకీయాలు, వ్యాఖ్యలు రాశారు అని,ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛ ర్యాంకింగ్లో మొత్తం 180 దేశాల్లో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ విత్అౌట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలిస్టు రవీష్కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది. ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన హైదరాబాద్ వీరుడు షోయబుల్లా ఖాన్ని మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలి అని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం. ఆయన చనిపోయి 75 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో మనం మరింతగా షోయబుల్లాఖాన్ లాంటి త్యాగధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి. ఇది సెక్యులర్ శక్తులు ప్రస్తుత మతోన్మాద సందర్భంలో చేయాల్సిన అవసరమైన పని అని,ప్రస్తుతం దేశమంతటా రగులుస్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలన్నా ఆయన స్మారకంగా ప్రతియేటా 'హిందూ–ముస్లిం' ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరపున అవార్డు ఇవ్వాల్సిన అవసరమున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నది సల్మాన్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు అడ్డగట్ల నరేందర్, ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ఉబ్బనీ శ్రీహరి, సంతోష్, ఎజాజ్ అలీ, రాజుకుమార్, దేవేందర్, రాకేష్, వెంకన్న, అశోక్ ,తదితరులు పాల్గొన్నారు..

## ములుగు జిల్లా కేంద్రంలో గట్టమ్మ దేవాలయం వద్ద ఘనంగా ఆదివాసీ కొమురం భీం 86వ వర్ధంతి

-ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):




ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసీల పోరాటాల యోధుడు కొమురం భీం 86 వర్ధంతి సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జల్ జంగిల్ జమీన్ అనే నినాదాలతో ఆదివాసులను ఏకం చేసి స్వయంపాలన కొరకు పోరాటం చేసిన యోధుడు గొండ్ జాతి ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. బ్రిటిష్ కాలంలోతెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన యోధుడు కొమరం భీమ్ అని అన్నారు.భారత దేశంలో 10 శాతం ఆదివాసీ జనాభాకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా నిర్వహిస్తే అభివృద్ధిలో ఆదివాసులు ముందుంటారని అన్నారు. కాని ఐటిడిఏ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసుల హక్కులు నిర్వీర్యమై ఆదివాసుల బతుకులు ఎండిపోతున్నాయని అన్నారు.పేరుకు గిరిజనులు తప్ప మా యొక్క లబ్దిని గిరిజనేతరులు ఏజెన్సీ గ్రామాలలో పడి దోచుకుంటున్నారని అన్నారు.ఇంకా ఎన్ని సంవత్సరాలు మాపై దాడులు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గడిచిన 76 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఏ ఆదివాసీ గిరిజన ప్రాంతాలకు సరైన అభివృద్ధి లేక విచ్చలవిడిగా అధికారులు పాలిస్తున్నారని అన్నారు.ఐటిడిఏ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజలు జీవన విధానాలు ఐటిడిఏ అధికారులు పట్టించుకోలేకపోతున్నారని అన్నారు.శాశ్వత పరిష్కారాలకు అధికారులు పరిష్కారం చేయలేక పోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంకిడి రవి,జిల్లా నాయకులు అన్నవరం రవికాంత్, నరేష్,లక్కీ,ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు కొత్త సదయ్య,కొత్త లక్ష్మయ్య, ఆరిగెల సమ్మయ్య,ఆకుల మొగిలి,ఆకుల రాజు,ఆకుల రఘు,చిర్ర ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోయాబ్ ఖాన్ జయంతి వేడుకలు

**గంగారం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**

గంగారం మండల కేంద్రంలో పత్రిక రిపోర్టర్ ఆధ్వర్యంలో షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారం మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి గుండగాని శ్రీధర్ మాట్లాడుతూ సమసమాజం కోసం అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నాడు.మొదట షోయబ్ 'తేజ్ 'అ%ు%ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, అతను తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు.తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరాడు. పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది. తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించాడు. 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం



చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికివేస్తామన్నాడు. 1948 ఆగస్టు 21వ తేదిన కాచిగూడ రైల్వే స్టేషను రోడ్ లో ముష్కరులు అతను వార్తలు రాసే కుడి అరచేతిని ముష్కరులు నరికేశారు. 1948 ఆగస్టు 22 న తెల్లవారుజామున షోయబ్ తుది శ్వాస విడిచాడు.నిజాం సర్కార్. షోయబ్ అంతిమయాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో అతను ఖననం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**-రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**-బయ్యన్న వాగు రిజర్వాయర్లో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే**

**-ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన**

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు తెలిపారు. అందుకోసం 25 వేల కోట్ల నిధులను ప్రభుత్వం సమకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాళ్లు పండించిన క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి సన్న వడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డుదారులకు త్వరలోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలలలోనే 18 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని, మరో 3,4 నెలల్లో 12 వేల కోట్ల రుణాలు మాఫీ



చేయనున్నట్లు తెలిపారు. 43 లక్షల మంది రైతులకు 31 వేలకోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగిందని, మిగతా రైతులకు త్వరలోనే జరుగుతుందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగినా, సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మండలంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 3 లక్షల చేప పిల్లలను మత్స్యకారుల ఆధ్వర్యంలో రిజర్వాయర్ లో వదిలారు. కులవృత్తుల వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆమె పరిశీలించారు. మొగుళ్ల చెరువు దగ్గర 25 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పిడి వసంత, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తహసిల్దార్ కోలా చంద్రమోహన్, మార్కెట్ కార్యదర్శి, ఏపీఎం సత్యనారాయణ, అధికారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నెక్కొండ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**



నెక్కొండ మండల బిజెపి అధ్యక్షుడు నాయిని అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పొనుగోటి పాపారావు లు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామాలలో సభ్యత్వ నమోదు చురుగ్గా కొనసాగుతుందని ఇదేవిధంగా ఈ కార్యక్రమం ముందుకు విజయవంతంగా కొనసాగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గూడపూడి రామకృష్ణ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చు దయాకర్ బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ ఆముదాల రమేష్ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు నెక్కొండ మండల సీనియర్ నాయకులు దామచర్ల రామారావు శ్రీరంగం శ్రీనివాస్ తాళ్లూరు లక్ష్మయ్య రాంపల్లి రామ్ గోపాల్ గడ్డల సతీష్ శ్రీరంగం సతీష్ మల్లం మల్లేష్ ముంగిశెట్టి మల్లయ్య మందాటి రంగారావు జయప్రకాష్ సంపత్ రావు సుబ్బారావు నాగరాజు గుట్లకొండ వెంకన్న బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు




**ఆత్మకూరు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**

ఇటీవల కటాక్షపూర్ పెద్ద చెరువు ముత్తడిలో టూ వీలర్ అదుపు తప్పి నీలం స్రవంతి మరణించింది. కాగా హౌస్ బుజుర్గు బిఆర్ఎస్ నాయకులు రోడ్డు ప్రమాదంలో మరణించిన నీలం స్రవంతి భర్త కుమారస్వామి (కేసీఆర్) ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుమారస్వామి కుటుంబానికి ఎల్లవేళలా తోడు నీడగా ఉంటామని వారి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన వెన్నంటి ఉంటామని తెలుపుతూ ఆర్థిక సహాయముగా పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి 27,600/- రూపాయలు వారి కుటుంబానికి సహాయం అందించారు.

# సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ

**-మండల అధ్యక్షులుగా విక్రమ్ కుమార్**



**దేవరుప్పుల, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):-**

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నల్ల విక్రమ్ కుమార్ ను నియమించినట్లు కమిటీ జిల్లా అధ్యక్షుడు గోపాల్ దాస్ ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నల్ల విక్రమ్ కుమార్ స్వచ్ఛందంగా సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు. నల్ల విక్రమ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాన కలిగించేందుకు కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యత్వ నమోదులో పాల్గొన్న డా. వన్నాల వెంకటరమణ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని వరంగల్ చౌరస్తాలో బీజీపీ సభ్యత్వ నమోదు క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు దేశ ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ మద్దతు పలుకుతూ సభ్యత్వాలు పొందుతున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా,రేపల్లె స్వర్ణజ, తోటకూరి రాజేశ్వరి, మార్త ఉష, పిట్ట సరస్వతి, ఐతం స్వరూప, దేవిక, అపర్ణ, శర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ్ హరి శంకర్, ముంద్రాతి వెంకటేశ్వర్లు ,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, గోవింద్ సింగ్, అంకాల జనార్ధన్, కందకట్ల మల్లిఖార్జున్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**దేవరుప్పుల అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):-**

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో మొదటి కవిగా గౌరవించబడ్డారని, అతను గొప్ప ఋషి, ఉత్తర కాంటోతో సహా 24 వేల శ్లోకాలు, 7 కాండాలు (కాండలు) కలిగి ఉన్న ఇతిహాసమైన రామాయణ రచయిత వాల్మీకి మహర్షి వాల్మీకి అని కొనియాడారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు అంబాల శ్రీధర్ గౌడ్ వెంకటేష్ భాగ్యలక్ష్మి సర్వేయర్ అరుణ జ్యోతి రికార్డు అసిస్టెంట్లు మహేందర్ రాజు మంజుల అటెండర్లు యాకన్న అక్బర్ చంద్రయ్య ధరణి ఆపరేటర్ నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఫార్మసీ కాలేజీ లు బంద్..






**- రియంబర్స్ బకాయిలు చెల్లించడం లేదంటూ ఫార్మసీ కాలేజిలు బంద్**

**దామెర, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**

హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని కేర్ ఫార్మసీ కాలేజి ని యాజమాన్యం గురువారం బందు చేశారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఫార్మసి కాలేజీలు బంద్ చేశారు. యాజమాన్యం కాలేజీలు నిర్వహించే స్థితిలో లేమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించే వరకు కాలేజీలు బందు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు గేటు బయట ఉండి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకాడమిక్ ఇయర్ లాస్ అవుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాలేజీ యాజమాన్యాలకు బకాయిలు చెల్లించి అకాడమిక్ ఇయర్ లాస్ కాకుండా చూసుకోవాలని విద్యార్థులు కోరారు. కాలేజి యాజమాన్యం చేపట్టిన ఈ బంద్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని కళాశాల యాజమాన్యం కోరింది.

# ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడిగా మురహరి బిక్షపతి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

2001 తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఆది నుండి తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు పోరాటం నిర్వహించిన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలానికి చెందిన ఉద్యమకారుడు మురహరి బిక్షపతిని ములుగు జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు మురహరి బిక్షపతికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన నూతన జిల్లా అధ్యక్షుడు మురహరి బిక్షపతికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు మురహరి బిక్షపతి మాట్లాడుతూ..తనను ములుగు జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా నియమకానికి సంహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమకారుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి






**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.**

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :**

జిల్లాలోని ప్రతి మండలం పరిధిలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివరాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, వీవోఏలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ డేటా ఎంట్రీ పక్కాగా చేయాలన్నారు. ప్రతి రోజు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం వివరాలను కరెక్ట్ గా నమోదు చేయాలన్నారు. ఒకవేళ ఒకదానికి బదులుగా మరొకటి నమోదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫిగా సాగేటట్టు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏపీఎంలు పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :**

మహర్షి వాల్మీకి జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి గొప్ప మహర్షి అని పేర్కొన్నారు. రామాయణాన్ని రచించిన మహా ముని వాల్మీకి అని అన్నారు. మహర్షి వాల్మీకి ఆచరించిన ఆదర్శాలను మనం ఆచరించాలన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో బోయ వాల్మీక సంఘం నాయకులు అడిగిన అంశాలపై అదనపు కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దామాషా ప్రకారం వర్తించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర జిల్లా అధికారులతో పాటు బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భోగి కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు నిగ్గుల వెంకటప్రసాద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం





**-చెరువులు, కుంటలకు హద్దులను ఏర్పాటు చేయాలి.**

**-ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో వేగం పెంచాలి.**

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, కుడా, టౌన్ ప్లానింగ్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ, కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎక్కడైతే చెరువులు, కుంటలు ఉన్నచోట్లా రెవెన్యూ, సాగునీటి పారుదల శాఖల అధికారులు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలలో డీపీవో చర్యలు చేపట్టాలన్నారు. విస్తీర్ణం ప్రకారం చెరువులు, కుంటలకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపట్టనున్న జంక్షన్, సుందరీకరణ పనులకు సంబంధించిన వివిధ అంశాలను కూడా, ఆర్టీసీ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, డీపీవో లక్ష్మీ రమాకాంత్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ నోడల్ అధికారి శంకర్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఇంచార్జి సీపీవో రవీందర్ రాడెకర్, ఈఈ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దేవరుప్పుల అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):-**

మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, డిఆర్డిఓ వసంత, ఆర్డీఓ కొమురయ్య, డిపిఎం రాజేంద్ర ప్రసాద్, ఎంపిఓ సురేష్, ఐకెపి ఎపిఎం వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం కృష్ణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు తదితరులున్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో ఐకేపి అధికారుల నిర్లక్ష్యం

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన ఐకేపి వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లలో ఐకేపి అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడటానికి కనీసం సరియైన మైకును ఏర్పాటు చేయలేకపోయారు. నీడ సౌకర్యం, నీటి సౌకర్యం కల్పించక పోగా చిన్నపాటి టెంట్ వేసి మమ అనిపించారు. సగం మంది రైతులు ఎండలోనే నిలబడి ఎమ్మెల్యే ప్రసంగాన్ని వినాల్సి వచ్చింది. అధికారుల తీరు పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# భగీరథ పైప్ లైన్ లీక్ .. వృధాగా పోతున్న నీళ్లు ..

**- పట్టించుకోని అధికారులు**






**దామెర, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**

భగీరథ పైప్ లైన్ లీకై నీళ్లు వృధాగా పోతున్నాయి. దామెర మండలం సింగరాజుపల్లి శివారులోని భగీరథ ప్యూరిఫికేషన్ సెంటర్ నుండి కొద్దీ దూరంలోనే మెయిన్ పైప్ లీకై నీళ్లు వృధాగా ఎస్సారెస్పీ కెనాల్ పోతున్నాయి. భగీరథ ప్లాంట్ కొద్దీ దూరంలోనే లీకై పోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదు. నీళ్లు పైకి కనపడకుండా ఇసుక బస్తాలు అడ్డుగా పెట్టి కవర్ చేస్తున్నారు. పైప్ లైన్ లీక్ కాకుండా నీళ్లు వృధాగా పోకుండా శాశ్వత పరిష్కారం చూడటం లేదు. అధికారులు నిత్యం వెళ్లే మార్గం లోనే నీళ్లు వృధాగా పోతున్నప్పటికీ నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని చుట్టూ పక్కల రైతులు ఆరోపిస్తున్నారు. లక్షలు ఖర్చు చేసి ప్లాంట్ ఏర్పాటు చేసి ప్యూరి ఫై చేసిన నీరు కెనాల్ లో వృధాగా పోకుండా జాగ్రత్త తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని అలసత్వం వహిస్తున్న భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల రైతులు కోరుకుంటున్నారు.

## గిరిజనుల హక్కుల కోసం గెరిల్లా యుద్ధం సాగించిన ధృవతార కొమురం భీమ్

**- అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు**



**పర్వతగిరి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**

హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అని నినదించి గిరిజనుల విముక్తి కోసం నాటి నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం సాగించిన ఉద్యమ ధృవ తారా కొమురం భీమ్ అని అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు అన్నారు. గురువారం కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ వద్దగల దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం ప్రక్కన ఉన్న మ్యూజియంలో ఆదివాసి కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అంతకుముందు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగిలి బాబు మాట్లాడుతూ కొమురం భీమ్ చేసిన పోరాటం వలన ఆదివాసీలకు గాని, అణగారిన వర్గాల వారికి గాని నేడు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే అది కొమురం భీమ్ చేసిన త్యాగమని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అనగారిన వర్గాల వారు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## టాస్క్ ఫోర్స్ దాడులు రేషన్ బియ్యం పట్టివేత



**ఆత్మకూరు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**

టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో తక్కళ్లపల్లి చిరంజీవి అక్రమంగా పీడీఎస్ బియ్యం డంప్ చేస్తున్నారనే విశ్వశనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులుగురువారం దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి చిరంజీవి 11 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అదే గ్రామానికి చెందిన కంది సమ్మిరెడ్డి ఇంట్లో నిలువ చేశాడనే పక్క సమాచారంతో ఈ దాడులు జరిపినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు నిందుతుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్ ఎస్సై శరత్, టాస్క్ ఫోర్స్ టీమ్ పాల్గొన్నారు.

# ఐనవోలులో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు...





**-భారీగా పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం తోపాటు పంథిని గ్రామంలో గురువారం టాస్క్ ఫోర్స్ తోపాటు పోలీసులు సంయుక్తంగా పిడిఎస్ బియ్యం పై మెరుపు దాడులు చేశారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వపై విశ్వసనీయ సమాచారం మేరకు ఐనవోలు పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ బృందం పంథిని గ్రామంలోని శారద పౌల్ట్రీ ఫారానికి చేరుకుని మిర్యాల ధనుంజయ (63) ను పట్టుకున్నారు. ఇనవోలు పీఎస్ పరిధిలోని ఇనవోలు మండలం ఇనవోలు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల 43 కిలోల పీడీఎస్ బియ్యం, 72 క్వింటాళ్ల పీడీఎస్ బ్రోకెన్ బియ్యాన్ని మొత్తం 84.43 క్వింటాళ్ల (సుమారు) విలువ రూ.2,19,518/- స్వాధీనం చేసుకున్నారు. మిర్యాల ధనుంజయ, రాజశేఖర్, ఆటో యజమాని డ్రైవర్, టీఎస్ 03 యు ఏ 9853, డ్రైవర్ ను అరెస్టు చేయగా వరంగల్ ఎస్ఆర్ నగర్ కు చెందిన అనంతల రాజేందర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం ఐనవోలు పోలీసులకు అప్పగించారు.ఐనవోలు పోలీసులతో కలిసి టాస్క్ ఫోర్స్ బృందం పంథిని గ్రామంలోని అభిరామ్ సాయి పౌల్ట్రీ ఫారానికి చేరుకుని, గరిశాల కర్ణాకర్ (45) ఇనవోలు పీఎస్ పరిధిలోని ఇనవోలు మండలం పంథిని గ్రామం అతని వద్ద నుంచి అక్రమంగా నిల్వ ఉంచిన రూ.59,488/- విలువ చేసే 22.88 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం ఐనవోలు పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సిఐ రంజిత్, సిబ్బంది పోలీస్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్..

**-కిసాన్ పరివార్ సీఈఓ కృతజ్ఞతలు తెలిపిన మానుకోట జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్...**

**డోర్నకల్ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి) :**

డోర్నకల్ మండలంలోని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురైన జర్నలిస్ట్ అజ్మీర సక్రం మంచానికే పరిమితమైన డోర్నకల్ మండల జర్నలిస్ట్ సక్రాంనాయక్ పరిస్థితి ని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ దృష్టికి తీసుకవెళ్ళిన టియుడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చరవాణితో మాట్లాడి తక్షణమే జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించాలని కోరగా తక్షణమే స్పందించి జర్నలిస్ట్ సొంత గ్రామమైన దుబ్బ తండకు సీఈఓ డాక్టర్ వివేక్ చేరుకొని సక్రం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తను ఒక డాక్టర్ వృత్తిలో కొనసాగిస్తున్నందున సక్రం మెడికల్ రిపోర్టులను పరిశీలించి హైదరాబాద్ లోని వైద్యులతో చరవాణితో మాట్లాడి కిసాన్ పరివార్ పక్షాన మెరుగైన వైద్య అందేలా చూస్తామని సీఈవో డాక్టర్ వివేక్ వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు.జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా కిసాన్ పరివార్ సభ్యునిగా భావించి ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా సీఈఓ డాక్టర్ వివేక్ చెప్పారు. తదనంతరం పదివేల రూపాయల చెక్కును సక్రం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా టియు డబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ వినతిని స్పందించి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేకు జర్నలిస్టుల తరఫునుండి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, డోర్నకల్ మండల అధ్యక్షులు పిట్టల సరేష్,కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్,ప్రధానకార్యదర్శి మంద ప్రకాష్,గవినియాకేష్, భూక్య యువరాజ్, సత్యనారాయణ, కిసాన్ పరివార్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు..

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**డోర్నకల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి :**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డోర్నకల్ మండలాన్ని గుడుంబా రహిత మండలం గా చేసేందుకు గుడుంబా స్థావరాలపై గుడుంబా తయారు చేసే వారిపై నిఘా పెట్టి దాడులు నిర్వహించినట్లు సీఐ భూక్య రాజేష్ తెలిపారు. గురువారం మండలంలోని తెల్ల బండ తండ గ్రామంలో గుడుంబా స్థావరాలపై సీఐ ఎస్సై వంశీధర్ తమ సిబ్బందితో 15 లీటర్ల గుడుంబా ,500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. బాదితులు నలుగురిపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

